క్లుప్తంగా

శాకాంబరీగా దర్శనమిచ్చిన మూలమ్మ



అవుకు: పట్టణ సమీపంలోని కాశీ విశ్వనాథ స్వామి ఆలయ సమీపంలో వెలసిన మూలమ్మ ఆలయంలో ఆషాఢ పౌర్ణమిని పురస్కరించుకొని మంగళవారం మూలమ్మ శాకాంబరీగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ పూజారి నరసింహులు, హరి మురళీ ఆధ్వర్యంలో అమ్మవారిని కూరగాయలతో అమ్మవారిని సుందరంగా అలంకరించారు. పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

శ్రీ చౌడేశ్వరిదేవికి వెండి కిరీటం

బనగానపల్లెరూరల్:మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారికి అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణానికి చెందిన శ్రీ విష్ణు సిల్క్ హౌస్ యజమాని చింతరామకృష్ణ,లక్ష్మి దంపతులు వెండి కిరీటాన్ని బహూకరించారు. ఈ మేరకు రూ.32వేల విలువ 41.5 గ్రాముల వెండి కిరీటాన్ని ఈఓ రామానుజన్, మాజీ ఆలయ చైర్మన్ పీఆర్ వెంకటేశ్వరరెడ్డికి అందజేశారు. దాతలను సన్మానించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు

అంకాలమ్మకు వెండి కిరీటం బహూకరణ

డోన్ : పట్టణంలోని పాతపేటకు చెందిన విద్యుత్ శాఖ ఉద్యోగి పురుషోత్తం, హర్షిత కుటుంబ సభ్యులు అంకాలమ్మ అమ్మవారికి రూ.80వేల విలువ కేజీ వెండి కిరీటాన్ని బహూకరించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో దాత కుటుంబీకులు ఫొటోగ్రాఫర్ హరీష్, పావని, ఆదిత్య, రేణుకాదేవి, సాయి అనురిధ్, వల్లభ, సాయి పద్మ, వెంకట లక్ష్మమ్మలు పాల్గొన్నారు. .

తిరుపతికి వెళ్లి పింఛన్ అందజేత

కోవెలకుంట్ల: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామ వలంటీర్ వ్యవస్థ సేవలు జిల్లాలు దాటుతున్నాయి. మండలంలోని కలుగొట్లకు చెందిన వలంటీర్ శింగా రాజసింహారెడ్డి మంగళవారం తిరుపతికి వెళ్లి పింఛన్ అందజేశాడు. గ్రామానికి చెందిన వృద్ధురాలు రామసుబ్బమ్మ మోకాళ్ల ఆపరేషన్ నిమిత్తం తిరుపతి ఆసుపత్రిలో చేరింది. ఈ మేరకు వలంటీర్ వైద్యఖర్చులకు ఆసరాగా ఉంటుందని భావించి సొంత ఖర్చులతో అక్కడికి చేరుకుని పింఛన్ సొమ్ము అందజేశారు.

పండ్లు, బ్రెడ్లు పంపిణీ

అవుకు: వంగవీటి మోహన్‌రంగ 76వ జయంతి వేడుకలు అవుకు పట్టణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బలిజ సంఘం కార్యాలయంలో సంఘం పెద్దలు వంగవీటి మోహనరంగ చిత్రపటానికి పూలమాలలను వేసి నివాళులర్పించారు. అనంతరం అవుకు ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అలాగే పట్టణ సమీపంలోని జమ్ములమ్మ ఆలయం వద్ద ఉన్న బీసీ హాస్టల్‌లో విద్యార్థుల సౌకర్యార్థం నాలుగు ఫ్యాన్లను ఏర్పాటు చేసి, పిల్లలతో కలిసి కేక్ కటింగ్ చేశారు. కార్యక్రమంలో బలిజ సంఘం పెద్దలు పొన్నపాటి రమణ, వేటూరి రమణ, జక్కా మధు, గుర్రాల రామాంజినేయులు, గాజుల క్రిష్ణకుమార్, మామిళ్ల సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

మట్కా బీటర్ల అరెస్టు

బేతంచెర్ల: మండల పరిధిలోని ఆర్‌ఎస్ రంగాపురంలో మట్కా నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు ఏఎస్‌ఐ లింగమయ్య మంగళవారం తెలిపారు. మట్కా నిర్వహిస్తున్న బోయ వెంకట నరసింహులు, పాణ్యం మనోహర్‌ను అదుపులోకి తీసుకొని మట్కా చీటీలతో పాటు రూ. 7వేలు స్వాధీనం చేసుకుని కేసునమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.

గూడ్స్ రైలు ఢీకొని యువకుడు మృతి

బేతంచెర్ల: మండల పరిధిలోని ఆర్ ఎస్ రంగాపురంలో మంగళవారం గూడ్స్ రైలు ఢీకొని యువకుడు మృతి చెందాడు. గ్రామానికి చెందిన వేణు కుమారుడు కిశోర్(21) పొలం దగ్గరకు వెళ్లే క్రమంలో రైల్వే ట్రాక్‌పై వెళ్తుండగా గూడ్స్ రైలు ఢీకొట్టడంతో అక్కడే కక్కడే కిశోర్ మృతి చెందాడు. రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం డోన్‌కు తరలించారు.

మాట్కా బీటర్ల అరెస్టు

డోన్ టౌన్ : పట్టణంలోని ఇందిరానగర్‌లో మట్కా రాస్తున్న నాగరాజు, రామాంజనేయులు, మనోహర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు పట్టణ సీఐ శేషయ్య మంగళవారం తెలిపారు. వారి నుంచి రూ.4వేలతోపాటు మట్కా చీటీలు,15 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా జడ్జి రిమాండ్‌కు ఆదేశించినట్లు సీఐ తెలిపారు.

వ్యక్తికి తీవ్రగాయాలు

బేతంచెర్ల: స్థానిక నంద్యా రహదారిలో వాకింగ్ వెళ్లిన రమేష్ అనే వ్యక్తిని ఆటో ఢీ కొంది. ఈ ప్రమాదంలో అతని తలకు తీవ్రగాయాలు కావడంతో బేతంచెర్ల సీహెచ్‌సీకి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు 108 వాహనంలో తీసుకెళ్లారు.

పశుపోషణకు ప్రభుత్వం చేయూత

- 75 శాతం సబ్సిడీతో గడ్డి విత్తనాల సరఫరాకు శ్రీకారం
- నేటి నుంచి ఆర్‌బీకేల ద్వారా పంపిణీకి సర్వం సిద్ధం
- డోన్ నియోజకవర్గానికి 4,500 కేజీల విత్తనాలు మంజూరు

డోన్: వ్యవసాయ రంగానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తుంది. సాగుకు పెట్టుబడి సాయం నుంచి దిగుబడులు అమ్ముకునేంత వరకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం పాడిపోషకులకూ చేయూతనిస్తుంది. మూగజీవాల ఆరోగ్య సంరక్షణకు వైఎస్‌ఆర్ సంచార పశుఆరోగ్య సేవా వాహనాలను తీసుకొచ్చి గ్రామాలలోనే అనారోగ్యానికి గురైన పశువులకు వైద్య చికిత్సలు అందజేస్తున్న విషయం తెలసిందే. అత్యవసరమైతే పశువులను సిబ్బంది సేవా వాహనంలో సమీప పశువైద్యశాలకు తీసుకెళ్లి పూర్తిస్థాయిలో చికిత్సలు చేస్తున్నారు కూడా. ఈ నేపథ్యంలో పశుపోషణకు చర్యలు చేపట్టింది ప్రభుత్వం. పశుపోషకులకు ప్రభుత్వం 70 శాతం సబ్సిడీతో గడ్డి విత్తనాలను అందిస్తోంది. డోన్ నియోజకవర్గంలో ఈ మేరకు జూలై 5 నుంచి సబ్సిడీపై గడ్డి విత్తనాలు పంపిణీ చేసేందుకు అధికారయంత్రం సర్వం సిద్ధం చేసింది.



సబ్సిడీపై అందిస్తున్న పశుగ్రాసం

రైతు భరోసా కేంద్రాల ద్వారా జొన్న, మొక్కజొన్న లాంటి పశువుల మేత పెంపకానికి నాణ్యమైన విత్తనాలు అందజేయనున్నారు అధికారులు. డోన్ నియోజకర్గానికి జోవార్, మైజీ విత్తనాలు 4,500 కేజీలు మంజూరయ్యాయని పశుసంవర్ధక శాఖ ఏడి డాక్టర్ నాగరాజు తెలిపారు.

రెండు మాసాలలో పశుగ్రాసం దిగుబడి

వర్షాలు కురుస్తున్న ప్రస్తుత తరుణంలో విత్తనాలు పొలంలో చల్లుకుంటే రెండు నెలల్లోనే పశుగ్రాసం దిగుబడి మొదలవుతుంది. 20 సెంట్లలో దాదాపు కేజీ గడ్డివిత్తనాలను చల్లుకునే అవకాశం ఉంది. సక్రమంగా పైరును కాపాడుకుంటే 6 నుంచి 7 పశువులకు దాదాపు 6 నెలల పాటు పశుగ్రాస సమస్య ఉండదని అధికారులు చెబుతున్నారు. ఈ

మండల	జోవార్ విత్తనాలు	మైజీ విత్తనాలు
డోన్	1000 కేజీలు	500 కేజీలు
బేతంచెర్ల	650 కేజీలు	850 కేజీలు
ప్యాపిలి	850 కేజీలు	650 కేజీలు

పశుగ్రాసంలో అత్యధిక ఖనిజ లవణాలు, మాంసకృత్తులు పుష్కలంగా ఉండడంతో పశువులకు సమతూల్య ఆహారం లభిస్తోంది.

పశుపోషకులకు ఎంతో ఉపయోగం



ప్రభుత్వం సబ్సిడీపై అందజేయనున్న గడ్డి విత్తనాలు పశుపోషకులకు ఎంతగానో ఉపయోగపడుతోంది. పశువులకు మేత సమస్య తీరడమే కాక పోషణ భారం చాలా వరకు తగ్గుతుంది. పాడి రైతులు ఆయా రైతుభరోసా కేంద్రాల ద్వారా ఈ గడ్డి విత్తనాలను 75 శాతం సబ్సిడీపై పొందవచ్చు.

– డాక్టర్ నాగరాజు, పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు, ప్రాంతీయ వైద్యశాల, డోన్.

రక్షణ చట్టం అమలు చేయాలని న్యాయవాదుల ర్యాలీ


పాతబస్టాండ్ గాంధీ చౌక్ నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

డోన్ : దేశవ్యాప్తంగా న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ డోన్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు రేగటి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో లాయర్లు మంగళవారం విధులను బహిష్కరించి నిరసన ర్యాలీ నిర్వహించారు. కోర్టు నుంచి పాతబస్టాండ్‌లోని జాతిపిత విగ్రహం వరకు ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా రేగటి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా న్యాయవాదులపై దాడులు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కడో ఒక చోట నిత్యం న్యాయవాదులపై దాడులు జరుగుతుండటం అమానుషమన్నారు. వీటిని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర కార్యదర్శి రాగుల రాముడు మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమ నిధికి రాష్ట్రంలో రూ.100 కోట్లు కేటాయించాలని కోరారు. డోన్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శేషశయన రావు, ఉపాధ్యక్షుడు శివరామక్రిష్ణ, సహాయ కార్యదర్శి బాలరంగడు, కోశాధికారి మంగమూరి శ్రీనివాసులు, సీనియర్ న్యాయవాదులు వేణుగోపాల్‌గౌడ్, ఎస్‌టీ అరుణ్, కానాల మహేష్, మాధవ కృష్ణారెడ్డి, బద్దల వెంకటేశ్వర్లు, సురేష్, కడిమెట్ల నారాయణ, గార్లపాటి మద్దిలేటి, రవిమోహన్, చంద్రశేఖర్, కవీశ్వరుడు, సుబ్రహ్మణ్యం, జొన్నలగడ్డ శ్రీను, గోపాల్, హుసేన్, వంశి, కృష్ణ, మహిళ న్యాయవాదులు మీనిగ కుమారి, హీనా, సైరాని తదితరులు పాల్గొన్నారు.

నేడు మెట్టుపల్లెలో గడపగడపకు మనప్రభుత్వం

అవుకు: మండల పరిధిలోని మెట్టుపల్లె లో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హాజరవుతారని, ఇంటింటికీ తిరిగి ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించడంతోపాటు సమస్యలు తెలుసుకుని పరిష్కార చర్యలు తీసుకుంటారని చెప్పారు.

బీవీ సుబ్బారెడ్డి సేవలు చిరస్మరణీయం

కోవెలకుంట్ల:రేనాటిగడ్డ ఖ్యాతిని దేశ నలుమూలలా చాటారని దివంగత బీవీ సుబ్బారెడ్డి సేవలు చిరస్మరణీయమని మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. బీవీ సుబ్బారెడ్డి 120వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం స్థానిక గ్రామ పంచాయతీ పక్కన ఉన్న పార్కులో బీవీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవెలకుంట్ల నియోజకవర్గానికి ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా, ఉపముఖ్యమంత్రిగా, పది సంవత్సరాల పాటు స్పీకర్‌గా సేవలు అందజేశారని గుర్తు చేశారు. అలాగే ప్రకృతి పీఠం ఆధ్వర్యంలో పీఠం అధ్యక్షుడు బీవీ సుబ్బారెడ్డి జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నాగేశ్వరరెడ్డి, పుల్లయ్య, రిటైర్డ్ హెచ్‌ఎం నారాయణస్వామి, శ్రీనివాస రెడ్డి, టైలర్ల సంఘం అధ్యక్షుడు అహమ్మద్ ఉసేన్, వాల్మీకి సంఘం నాయకుడు సుబ్బయ్య పాల్గొన్నారు.


బీవీ సుబ్బారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మార్కెట్‌యార్డు మాజీచైర్మన్

ప్రభుత్వ భవనాలు ముస్తాబు

- నేడు రూ.2.14కోట్లతో పూర్తయిన అభివృద్ధి పనులను ప్రారంభించనున్న ఎమ్మెల్యే కాటసాని

అవుకు: మండల పరిధిలోని మెట్టుపల్లెలో రూ. రూ.2.14కోట్లతో నిర్మించిన అభివృద్ధి పనులు ప్రారంభానికి ముస్తాబయ్యాయి. రూ.40లక్షలతో నిర్మించి గ్రామ సచివాలయ భవనం, రూ.21.8 లక్షలతో రైతుభరోసా కేంద్రం, రూ.30లక్షలతో నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంకుతోపాటు అవుకు నుంచి మెట్టుపల్లెకు రూ.70లక్షలతో 3.5 కిలోమీటర్ల బీటీ రోడ్డు, రూ.53లక్షలతో నిర్మించి సీసీ రోడ్డును జూలై 5న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రారంభించనున్నారు. ఈ మేరకు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు సర్వం సిద్ధం చేశారు.


రూ.21.8 లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రం

అల్లూరి ఆశయాల సాధనకు కృషి చేయాలి

కోవెలకుంట్ల: స్వాతంత్ర సమర యోధుడు, తెలుగు జాతి ముద్దుబిడ్డ అల్లూరి సీతారామరాజు ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైస్ ప్రిన్సిపాల్ బాబునాథ్ అన్నారు. స్థానిక వాసవీ బొమ్మిడాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం అల్లూరి 126వ జయంతి, భారత ఆధ్యాత్మికవేత్త స్వామి వివేకానంద 120వ వర్ధంతిని నిర్వహించారు. ముందుగా అల్లూరి చిత్రపటం, స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన అల్లూరి త్యాగాలు, వివేకానంద ఆధ్యాత్మికతను వివరించారు. గుర్తు చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు రామసుబ్బారెడ్డి, భాస్కర్‌నాయుడు, వెంకటేశ్వరరెడ్డి, రాజు, నాగేశ్వరరెడ్డి, రాజశేఖర్, కృష్ణశాంక్ పాల్గొన్నారు.

బనగానపల్లెరూరల్ : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని నిర్వహించారు. అల్లూరి చిత్రపటానికి అధ్యాపకులు డాక్టర్ బడేసాహెబ్, డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా ఏపీ గిరిజన సమాఖ్య నియోజకవర్గ అధ్యక్షుడు కాలింగ్‌రాముడు ఆధ్వర్యంలో స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో అల్లూరి జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి విప్లవ జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు కిశోర్, నాయక్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

డోన్ టౌన్ : స్థానిక పాతపేట హైస్కూల్లో మంగళవారంహెచ్‌ఎం పద్మావతి అల్లూరి సీతరామరాజు, స్వామి వివేకానంద వర్ధంతిను పురస్కరించుకుని వారి చిత్ర పటాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి, లక్ష్మయ్య, శివప్రసాద్, లీలావతి, ప్రసాద్‌రావు, దేవేంద్రప్ప పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ప్రజలు సుభిక్షం

- అర్హులందరికీ ప్రభుత్వ ఫలాలు
- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

సంజామల: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, రాష్ట్రాభివృద్ధి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని ముక్కమల్ల గ్రామంలో రెండవ రోజు మంగళవారం ఎమ్మెల్యే గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. కర్నూలు ఉమ్మడి జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ శీలా రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి, కర్నూలు కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ గుండం సూర్య ప్రకాష్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ మల్కిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, ఎంపీపీ పోచ రమాదేవి, సర్పంచ్ కనక రమాదేవి, తహసీల్దార్ మల్లికార్జునరావు, ఎంపీడీఓ నాగకుమార్, ఏఓ సుధాకర్ రెడ్డి, ఏపీఓ ప్రకాష్ రావు, మాజీ సర్పంచ్ పోచా వెంకటరామిరెడ్డి తదితరులతో కలిసి ఎమ్మెల్యే కాటసాని గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించడంతోపాటు ప్రజలతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వర్తించిన సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను లబ్దిదారులకు అందజేశారు. అర్హత ఉండి కూడా సంక్షేమ పథకాలు ఏవైనా రావాల్సి ఉందా అని అక్కచెల్లెమ్మలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో కరెంట్ స్థంభాలు ఏర్పాటు చేయించాలని స్థానికులు కోరగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సీఎం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ముక్కమల్ల గ్రామ ప్రజలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.16.40 కోట్లు ప్రత్యక్షంగా అందిందని ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పోచా రామిరెడ్డి, లింగందిన్నే నాయకులు శివరామిరెడ్డి, నట్లకోత్తూరు రవికుమార్ రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, తిరుపతి రెడ్డి, పోచా శివారెడ్డి సుధాకర్ రెడ్డి, వేంకటేశ్వర్ రెడ్డి, గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

అన్నదానికి రూ. లక్ష విరాళం

కోవెలకుంట్ల: తిరుమల తిరుపతి దేవస్థానంలో నిత్యాన్నదానానికి మండలంలోని గుళ్లదూర్తి గ్రామానికి చెందిన చప్పల్లి బాలసుబ్బారెడ్డి మంగళవారం విరాళం అందజేశారు. తిరుమలకు వచ్చే భక్తులకు వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టు ఆధ్వర్యంలో నిత్యాన్నదానం చేస్తున్నారు. తనువంతు సాయంగా ఆ ట్రస్టుకు రూ. లక్ష విరాళం అందజేసి స్వామివారిపై భక్తిని చాటుకున్నాడు.

ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

అవుకు: స్థానిక ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలో రెండవ విడత ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం ప్రారంభమైందని ప్రిన్సిపాల్ బాబు మంగళవారం తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, హెచ్‌ఈసీ, సీఈసీ గ్రూపులు(ఇంగ్లిష్, తెలుగు మీడియం) ఉన్నాయన్నారు. ఈనెల 15వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే ఇంగ్లిష్ సబ్జెక్టు బోధించుటకు అతిథి అధ్యాపకులు కావలెనని, 7వ తేదీలో పుబయోడేటాను కళాశాలలో సమర్పిస్తే, 12వ తేదీన డెమో నిర్వహించి ఎంపిక చేస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు.

అధునాతన పరికరాలతో 108 వాహనం

బేతంచెర్ల: ప్రమాద సమయంలో బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధునాతన పరికరాలతో కూడిన 108 వాహనాలను అందుబాటులోకి తెచ్చారని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి అన్నారు.మంగళవారం స్థానిక శేషారెడ్డి సీహెచ్‌సీకి కేటాయించిన 108వాహనాన్ని వైద్యులు సాగరి,చరన్‌రాజు, విజయభాస్కర్ ఆధ్వర్యంలో వారు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో 108 సిబ్బంది సుంకన్న, నాగార్జున, మహేష్, శేఖర్ పాల్గొన్నారు.


వాహనాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎంపీపీ, నగర పంచాయతీ చైర్మన్

ధ్రువీకరణ పత్రాలు అందజేత


బిజనవేములలో లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలు అందజేస్తున్న దృశ్యం


సంజామలలో లబ్ధిదారులకు కుల ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న తహసీల్దార్, ఎంపీడీఓ

కోవెలకుంట్ల: మండలంలోని బిజనవేముల గ్రామ సచివాలయ ఆవరణలో మంగళవారం జగన్న సురక్ష సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఎంపీపీ భీమిరెడ్డి రమాదేవి తహసీల్దార్ పుష్పకుమారి, ఎంపీడీఓ రాధికతో కలిసి బిజనవేముల, వెలగటూరు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు వివిధ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఉసేనమ్మ, ఎల్వీ సుధాకర్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గీతాలక్ష్మి, ఉపాధి పథక ఏపీఓ శ్రీవిద్య, ఏఓ నిరంజన్, వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ భీమిరెడ్డి ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంజామల: మండల పరిధిలోని ఆకుమల్లలో మంగళవారం ఎంపీడీవో నాగ కుమార్, తహసీల్దార్ మల్లికార్జున రావు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ నూలి చిన్న వెంకటయ్య, ఏఓ సుధాకర్ రెడ్డి, ఏపీఓ ప్రకాష్, వైఎస్సార్‌సీపీ నాయకులు గౌరీగారి నాగేశ్వరరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి,రావులతో కలిసి 160 ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ సుధాకర్ రెడ్డి, మైనార్టీ నాయకులు ఖాసీం బాషా, రజాక్ బాషా, మహేశ్వర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బనగానపల్లెరూరల్ : అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే లక్ష్యంగా ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందని, పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ శివరామయ్య సూచించారు. మండలంలోని కైప, మీరాపురం గ్రామాల్లో మంగళవారం ఎంపీడీఓ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్జీదారులకు 11 రకాల సేవలకు సంబంధించి ధ్రువీకరణ పత్రాలను ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎంపీడీఓ లబ్ధిదారులకు అందజేశారు. కైప గ్రామంలో 343 మందికి, మీరాపురంలో 251 మంది అర్జీదారులకు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందజేశామని ఎంపీడీఓ తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు లచ్చమ్మ, పరమేశ్వరమ్మ, ఉప సర్పంచ్‌లు మొదుళ్ల రేణుక, పరమేశ్వరమ్మ, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు మొదుళ్ల ప్రతాప్‌రెడ్డి, గాలివీరారెడ్డి, ప్రతాప్‌యాదవ్, శ్రీనివాసరెడ్డి, నడిపెన్న,మండల జేసీఎస్ కన్వీనర్ గుండం నాగేశ్వరరెడ్డి, యాగంటి ఆలయ మాజీ చైర్మన్ బుచ్చిరెడ్డి, వార్డు సభ్యులు రామ్మోహన్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, ఆర్ఐ రాఘవేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లె ఒకటవ సచివాలయం పరిధిలో మంగళవారం తహసీల్దార్ దోనీ ఆల్‌ఫ్రెడ్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష క్యాంపు నిర్వహించారు. అర్జీదారులకు వివిధ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

అవుకు: మండల పరిధిలోని సంగపట్నం గ్రామంలో మంగళవారం ఎంపీడీఓ వెంకటేశ్వర రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. 77 మందికి కుల ధ్రువీకరణ, 79 మందికి ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఐ నరేంద్రకుమార్, ఈఓపీఆర్డీ రామక్రిష్ణవేణి, ఏపీఓ అనీఫా, సీనియర్ అసిస్టెంట్ రాముడు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

అర్హులకు న్యాయం... జగనన్న సురక్ష లక్ష్యం


యంబాయిలో జగనన్న ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఆర్డీఓ వెంకటరెడ్డి, ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి


భర్త మరణ ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజేష్, కమిషనర్ వెంకట్రామిరెడ్డి

- సాంకేతిక సమస్యలతో అందని పేదలకు ప్రభుత్వ ఫలాలు

బేతంచెర్ల: సాంకేతిక, ఇతర కారణాల మూలంగా మిగిలిపోయిన అర్హులను గుర్తించిన న్యాయం చేసేందుకే ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందని ఆర్డీఓ వెంకట రెడ్డి, ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మురళీకృష్ణ తెలిపారు. మండల పరిధిలోని యంబాయిలో సర్పంచ్ యుగంధర్ రెడ్డి, తహసీల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి, గోరుమానుకొండలో ఎంపీడీఓ వెంగన్న, గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు గ్రామ సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. గోరుమానుకొండలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్డీఓ వెంకట రెడ్డి, ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. సమస్య ఏదైనా అర్హులైన ఏ ఒక్క పేద సంక్షేమ పథకాలకు దూరం కాకూడదనే ఉద్దేశంలో ప్రభుత్వం చేపట్టిందన్నారు. అర్హత ఉండికూడా సంక్షేమ పథకాలు అందని పేదలు సమస్యను వివరిస్తే న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల అవసరార్థం 11 రకాల ధ్రువ పత్రాలను ఉచితంగా అందజేస్తున్నామని, జగనన్న సురక్షను పేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీటీ సత్య దీప్, ఈఓఆర్డీ ఈశ్వరన్న, ఎంపీటీసీ రామనాథం, వైఎస్సార్‌సీపీ నాయకులు బాబుల్ రెడ్డి, గూని నాగరాజు, తిరుమలేశ్వర్ రెడ్డి, ఎద్దులన్న పాల్గొన్నారు.

డోన్ : పట్టణంలోని పాతపేట కురుకుంద నగర్‌లో మంగళవారం జగనన్న సురక్ష క్యాంపు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్మన్ రాజేష్, కమిషనర్ వెంకట్రామిరెడ్డి, వైస్ చైర్మన్‌లు కోట్రికె హరికిషన్, జాకీర్ పలువురికి జనన, మరణ, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పూజారి వెంకటేశ్వరమ్మ, బత్తిన శివలక్ష్మి, బద్దల సుబ్బలక్ష్మి, కురుకుంద పద్మావతి తదితరులు పాల్గొన్నారు.


లబ్ధిదారునికి ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న ఎంపీపీ రాజశేఖర్‌రెడ్డి

డోన్ : మండలంలోని కొత్తకోట గ్రామంలో మంగళవారం ఎంపీడీఓ శ్రీనివాసులు, సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష క్యాంపును నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఎంపీపీ 15 కుటుంబాలకు చెందిన వారికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు ఆయన అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మల్లెంపల్లె రామచంద్రుడు, వ్యవసాయ సలహామండలి చైర్మన్ చంద్రన్న యాదవ్, వడ్డెర సంఘం నాయకుడు నాగరాజు పాల్గొన్నారు.

ప్యాపిలి: స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ బాలకృష్ణుడు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జున రెడ్డి హాజరయ్యారు. ప్రజలకు వివిధ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు బోరెడ్డి రాము, వైఎస్సార్ సీపీ నాయకులు రాజా మురళీ కృష్ణ, వ్యవసాయాధికారి రాజేశ్ పంచాయతీ కార్యదర్శి శివకుమార్ పాల్గొన్నారు.

అడిగిన వెంటనే ధ్రువీకరణ పత్రం



ఇతన పేరు కిట్టయ్య. కొలిమిగుండ్ల మండలం అంకిరెడ్డి పల్లె గ్రామం. కుల ధ్రువీకరణ పత్రం అవసరమైంది. ఈలోగా ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేసింది. వలంటీర్లు ఇంటికి వచ్చి అవసరమైన ధ్రువపత్రాలు ఇప్పిస్తామని వివరాలు సేకరించి టోకెన్ ఇచ్చారు. ఇంత సులభంగా డబ్బులు లేకుండా సర్టిఫికెట్ ఇస్తారని అనుకోలేదని సంతోషం వ్యక్తం చేశాడు.

– కిట్టయ్య,అంకిరెడ్డిపల్లె

సులువుగానే సర్టిఫికెట్ జారీ



నాకు గ్రామంలో కొంత స్థలం ఉంది. అయితే ఈ స్థలానికి సంబంధించి ఎలాంటి ఆధారాలు లేవు. పొజిషియన్ సర్టిఫికెట్ లేక ఇబ్బందులు పడుతున్న సమయంలో జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టింది ప్రభుత్వం. సచివాలయ సిబ్బంది, వలంటీర్ మా ఇంటి వద్దకు వచ్చి సమస్యను తెలుసుకొని, వారే పొజిషియన్ సర్టిఫికెట్‌కు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేశారు. నేడు ఎలాంటి డబ్బులు తీసుకోకుండా మా గ్రామంలోనే ఉచితంగా సర్టిఫికెట్ అందజేశారు. ఈ సర్టిఫికెట్‌తో గృహ నిర్మాణానికి దరఖాస్తు చేసుకునే అవకాశం వచ్చింది. ఇలాంటి అవకాశం కల్పించిన సీఎం వైఎస్ జగన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు. – పొజిషియన్ సర్టిఫికెట్ చూపిస్తున్న కోకిల మధురాణి,కైప గ్రామం

చాలా సంతోషంగా ఉంది



వలంటరీ మా ఇంటి వద్దకు వచ్చి సర్టిఫికెట్ కోసం పేరు రాసుకొని జిరాక్స్ కాపీ తీసుకెళ్లారు. నేడు ఆదాయ, కుల సర్టిఫికెట్లు ఉచితంగా అందజేశారు. చాలా సంతోషంగా ఉంది. గత టీడీపీ ప్రభుత్వంలో ధ్రువీకరణ పత్రాలు తీసుకునేందుకు 16 కిలోమీటర్లు దూరంలో ఉన్న మండల కేంద్రం సంజామలకు వెళ్లాల్సి వచ్చేది. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజల వద్దకు పాలన చేసి చూపుతున్నారు. – పూల ఖాజావలి, ఆకుమల్ల